

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

సోమవారం 7 ఏప్రిల్ 2025

# శ్రీరాముడు అందరి వాడు

## : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

### – కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



అందోల్ మేజర్ న్యూస్ : శ్రీరాముడు అందరి వాడని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజ నరసింహా అన్నారు. ఆదివారం జోగిపేట లోని పబ్బతి హన్ మాన్ మందిరంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రామ నవమి ఉత్స వాలకు మంత్రి హాజరయ్యారు. శ్రీ రామచంద్రుడంటే హిందువుల ఆరాధ్యదైవం అని అన్నారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) రాధిక, దంపతులు సీతారాముల కల్యాణంను ఆలయ పూజారి లక్ష్మణ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారుగా 5వేల మందికి పైగా భక్తులు, కాంగ్రేస్ పార్టీ యువ నాయకురాలు త్రిష, మణికంఠ దంపతులు, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, రంగ సురేష్, పట్లోళ్ల ప్రవీణ్, చందర్ నాయక్, ప్రవీణ్ కుమార్, పీఆర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ.మాణయ్య ,మాజీ ఎంపీటీసీ డి.వెంకటేశం, యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ నాయకులుకొషికే రాజశేకర్, చిట్యాల మధు, ఆకుల నాగయ్య లు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి, మేజర్ న్యూస్.... శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖీభవించాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మాజీ కౌన్సిలర్ రామప్ప ఆధ్వర్యంలో శ్రీరాముని కళ్యాణోత్సవం మహేశ్వర సిద్ధాంతి పర్యవేక్షణలో అట్టహాసంగా నిర్వహించబడింది. సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తి కీర్తనలతో ఆలయ పరిసరాలు పుణ్యభూమిగా మారాయి. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ సీడీసీ చైర్మన్‌లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్లు, చేర్యాల ప్రభాకర్, మల్లేశం, రింగుల వెంకన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ రామ మందిరానికి 50 లక్షల నిధులు : ఎమ్మెల్యే

● శ్రీ సీతారాముల స్వామి కి పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి రెడ్డి





మిగతా 5లో

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం హాజరైన నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



మిగతా 4లో

## ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు కలెక్టర్



మిగతా 8లో

- ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ, ఉత్తమ విద్యాబోధన
- జిల్లాలో 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం
- టేక్మాల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్
- ఆసుపత్రి, కేజీబీవీ, సబ్ స్టేషన్ పరిశీలించిన కలెక్టర్
- అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

# ఉమ్మడి పుల్కల్ మండలంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



ఉమ్మడి పుల్కల్ మండలంలో ఘనంగా అంగరంగ వైభవంగా మండల కేంద్రమైన పుల్కల్ తో పాటు చౌటకూరు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండుగ గా నిర్వహించారు. శ్రీ సీతారాముల మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా ఉదయం నుండి మూలవిరాట్టులకు అభిషేకం చేసి వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద రెడ్డి పేట ఆలయ చైర్మన్ బోడగామ అనంతం శోభ దంపతులు సీతారాముల కళ్యాణం జరిపించారు. పెద్దగొల్ల సుభాష్ శ్రీరాముల వారికి వెండి పాదుకలను బహుకరించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చౌటకూర్ మండలంలోని పలు గ్రామాలలో సర్పంచ్ పోరముల మాజీ అధ్యక్షుడు అందోల్ కృష్ణ, సారా పల్లి రామచందర్ రెడ్డి, ఉప్పరి గూడెం శివకుమార్ ,బాలాగౌడ్, కొర్పోల్ ఆంజనేయులు, సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల ఆలయ ప్రాంగణం రామ నామంతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో పుల్కల్ మురళీధర్ రెడ్డి, పెద్ద రెడ్డి పెట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తలారి



అంజయ్య, గంతి రామ్ చందర్, ఎర్ర సురేందర్, రాజమల్లయ్య, అంబదాస్ తదితరులు ఉన్నారు.

# ఖాజా గరీబ్ నవాజ్ జెండా ఉత్సవాలు



మునిపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని గత మూడు సంవత్సరాల నుండి పెద్దచేల్మేడ గ్రామంలో బాబుమియా ఆధ్వర్యంలో ఖాజా గరీబ్ నవాజ్ జెండామహోత్సవాల్లో గౌరారం సాబేర్ ప్రియ చిష్తీ ఉత్సవాలు పాల్గొన్నారు ఖాజా గరీబ్ నవాజ్ జెండా ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపి .మల్లేశం .దామోదర్. రమేష్. అశోక్. జయ రాములు. శ్రీనివాస్. మోహన్ రావు. మహేష్. లక్ష్మయ్య. కృష్ణ. ఆంజనేయులు. గ్రామ ప్రజలు యువజన సంఘాల నాయకులు. గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

**సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.**

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణ శివారులోని శ్రీరామ నవమి సందర్భంగా సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. తూప్రాన్ లో సీతారామచంద్రస్వామి విగ్రహాలను తూప్రాన్ పట్టణంలోని. శివాలయం నుండి రాములవారిని కళ్యాణానికి మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, ఆలయ చైర్మన్ దంపతుల ఆధ్వర్యంలో ప్రజాప్రజెంటీలు మేలు తాళాలతో ఊరేగింపుగా సీతారామచంద్రస్వామి



దేవాలయం వద్ద తీసుకెళ్లారు అక్కడ సభా మంటపంపై విగ్రహాలను ఉంచి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సలాక రాజేశ్వరి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి , శివంపేట ఎంపీపీ కల్లూరు హరి కృష్ణ



,కౌన్సిలర్లు నారాయణగుప్త శ్రీశైలం గౌడ్ వెంకటేశం భక్తులు ఆలయ కమిటీ మరియు ఇతర ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు సీతారామ కళ్యాణాన్ని తిలకించారు ,తరులు పాల్గొన్నారు. సమర్థవంతంగా నిర్వహించారు భక్తులకు ఏ లోటుపాట్లు లేకుండా వైశ్య సంఘ సభ్యులు అన్నదానం చేశారు. నవ్వుతూ ట్రేడర్స్ ఆధ్వర్యంలో నవోదయ శ్రీనివాస్ కళ్యాణం ఉత్సవానికి వచ్చిన భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్వర్యంలో.. పోతరం గ్రామములో సీత రాముల కళ్యాణ మహోత్సవం...



దుబ్బాక మండల పరిధిలోని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. స్వగ్రామం పోతారం గ్రామంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజుల. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు

# ఓడీఎఫ్లో ముగిసిన ఆవిర్భావ ఉత్సవాలు : విజేతలకు బహుమతులు అందజేత

కంది సూర్య మేజర్ న్యూస్: ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ (ఎద్దు మైలారం)లో నేషనల్ డిఫెన్స్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టీయూసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ముగిశాయి. గత మార్చి 24 నుంచి ప్రారంభమైన ఇంటర్-సెక్షనల్ క్రీడాకుటుంబ పోటీలు (క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్) ఓఎఫ్ఎంకె చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.ఎస్.ప్రసాద్ ప్రారంభించగా.. ఈ వేడుకలు శనివారం సాయంత్రం 7 గంటలకు సారత్ స్టేడియంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భానూరు సీఐ స్వామిగౌడ్, జేసీఎం-3 మెంబర్, వైస్ ప్రెసిడెంట్ జానార్దన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ కాసాల మల్లారెడ్డి, మాజీ ఈఎస్ఐ బోర్డు మెంబర్ రమణారెడ్డి, యూనియన్ అధ్యక్షుడు మణికిషన్, జనరల్ సెక్రటరీ యాదగిరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు పురస్కారాలు అందజేసి అభినందించారు. అదేవిధంగా ఆవిర్భావ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఓఎఫ్ఎంకె మేనేజ్మెంట్, ఐఎంఎస్ సెక్షన్, ఐఎన్ టీయూసీ యూత్ నాయకులు, కార్యవర్గ సభ్యులు,





ప్రతి ఒక్కరికి ఓఎఫ్ఎంకె ఎన్డీడబ్ల్యూయూ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్ టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వర్క్స్ కమిటీ మెంబెర్స్ అంకుష్ శర్మ, నరేందర్ రెడ్డి, జేసీ -4 మెంబర్ లక్ష్మినారాయణ, కోశాధికారి కారి నరేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ నరేష్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ బాలరాం, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కొండాపూర్ మేజర్ న్యూస్: మండలానికి సంబంధించి సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సుమారు మండలానికి సంబంధించి 15 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య సంరక్షణ కోసం. చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు విఠల్. సొసైటీ చైర్మన్ పవన్. మాజీ సర్పంచులు రుక్మొద్దీన్. అరవింద్ రెడ్డి. రవి. పాండురంగం. మల్లేశం. రఘునాథ్ రెడ్డి. జలీల్. సోషల్ మీడియా ఇంచర్జ్ శేఖర్. మోహన్. శ్యామ్ రావు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు నీటిలో పడి మృతి చెందిన వ్యక్తి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామ శివారులోని బ్రిడ్జి కింద మంజీర నది నందు గుండ్ల యాదగిరి తండ్రి శ్రీశైలం వయసు 30 సంవత్సరాలు ముదిరాజ్ వృత్తి చేపలు పట్టి జీవనోపాధి గ్రామం అచ్చన్న పల్లి టేక్మాల్ మండల్ చేపలు పట్టడానికని నిన్న తేదీ శనివారంనాడు రాత్రి 9 గంటల సమయంలో చేపలు పట్టడానికి ఇంట్లో నుండి బయలుదేరి వెల్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆదివారం నాడు ఉదయం ఏడు గంటల సమయంలో మృతుడి కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్ళగా తుక్కాపూర్ శివారులోని ఎల్లమ్మ టెంపుల్ వద్ద మృతుడి మోటార్ సైకిల్ ఉన్నందున అనుమానం వచ్చి మంజీరా నదిలో వెతుక్కుంటూ వెళ్ళగా బ్రిడ్జి కింద గల మడుగు వద్ద మృతుడి చెప్పులు ఉండగా అనుమానం వచ్చి అట్టిమడుగు నందు మృతుడు చేపలు పట్టుచుండగా ప్రమాదవశాత్తుగా చేపలు పట్టే వల రెండు కాళ్లుకు చుట్టుకోవడం వల్ల నీటిలో మునిగి మరణించినట్లు మృతుడి భార్య గుండ్ల ప్రియాంక అలియాస్ అంజలి



ఫిర్యాదు కొల్చారం పోలీసులకు ఇవ్వగా ఎస్ఐపి ఎండి గౌస్ ఆదివారం నాడు మధ్యాహ్నం ఒంటిగంటసమయంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## కౌడిపల్లి లో అంగ రంగ వైభవంగా సీతా రాములవారి కళ్యాణ మహోత్సవం

**- కళ్యాణ మహోత్సం చూసి తరించిన భక్తజనం**

**- అంతా జై శ్రీరామ్ అంటు భక్తి పారవశ్యంలో భక్తులు**

కౌడిపల్లి మేజర్ న్యూస్: సీతా రాముల వారి కళ్యాణ మహోత్సం చూసి తరించిన భక్తజనం అంతా జై శ్రీరామ్ అంటు భక్తి పారవశ్యంలో భక్తులు మునిగిపోయారు. శ్రీ రామ నవమినీ పురస్కరించుకొని కౌడిపల్లి శ్రీ అభయ సీతారామ ఆలయంలో సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం ఆదివారం నాడు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం నుండి రాముల వారి విగ్రహాన్ని మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి నెత్తిన పెట్టుకొని గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తుల ఎదుర్కొళ్ళు కార్యక్రమం నిర్వహించారు. అక్కడినుంచి ఉత్సవ మూర్తులను గ్రామం పురవీధుల మీదుగా మంగళ వాయిద్యాలతో, డబ్బు చప్పులతో, బాణాసంచా కాలుస్తూ గ్రామస్తులు భజన పాటలు పాడుతూ రామాలయం వరకు భారీగా ఊరేగించారు. వేద పండితులు కోలాచల రాజేశ్వర శర్మ, సజన్ శర్మ, సుమన్ శర్మ, పణింద్ర శర్మ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి కృపా కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని





స్వామివారిని వేడుకున్నట్టు తెలిపారు . కార్యక్రమంలో చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి. మాజీ ఎంపీపీ పద్మ నర్సింహారెడ్డి, కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రముఖులు చిలుముల దుర్గారెడ్డి, రాజు రెడ్డి, చిన్న చిన్నం రెడ్డి, డాక్టర్ పురుషోత్తం, చంద్రం దుర్గ గౌడ్, రిటైర్డ్ ఎస్ఐ శెట్టయ్య, చంద్రం కృష్ణ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, రాజు గుప్తా, కురుమ లక్ష్మణ్, పుండరీకం గౌడ్, పోల నవీన్, సందీప్ కుమార్, సత్యనారాయణ గౌడ్, మోతిలాల్ గౌడ్, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో శ్రీరామనవమీ సందర్భంగా రామ్ మందిర్ బంతిపూల దండలతో అంగరంగ వైభవంగా వేలసిపోయింది రామ్ మందిరంలో ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులతో గ్రామ పెద్దలు కలసి శ్రీ రాముని జన్మించిన సందర్భంగా ఉయ్యాలలో శ్రీరాముని విగ్రహం పెట్టి ఉయ్యాలను ఊపారు అలానే శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించి శ్రీరామ మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు కూడా పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు శ్రీరాముని శోభయాత్ర ఘనంగా ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ విజయబాపు రాజు రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి పత్తిగారి అంజయ్య దత్తు సేట్ వెంకట్ రెడ్డి సతీష్ రెడ్డి మాజీ సర్పంచ్ సంగయ్య నాయకులు ప్రవీణ్ గౌడ్ సుదర్శన్ సంగయ్య సంగారెడ్డి వెంకట్ రెడ్డి తిరుపతి రెడ్డి సంతోష్ రెడ్డి సూర్యకాంత్ అశోక్ జనార్ధన్ మాజీ ఉప సర్పంచ్ సాయిలు శివ రామప్ప పెద్దలు చిన్నలు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ'తో పాటు జిన్నారం మండల పరిధిలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీతారాములను దర్శించుకున్నారు. బొల్లారం'తో పాటు జిన్నారం, మంగంపేట గ్రామాల్లోనీ రామాలయాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న వితరణ చేశారు.ఎఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు చంద్రారెడ్డి'ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీతారాములు ఆదర్శ జంటగా మానవాళికి సదాస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, స్థానిక నాయకులు గోవర్ధన్ గౌడ్, భోజిరెడ్డి,



రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, దిననాథ్, రాజారామ్, జె.జె సింగ్, శ్రీమన్నారాయణ, లక్కన్ సింగ్, ఉత్సవ కమిటీ సభ్యుల, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు



మద్దూర్/మేజర్ న్యూస్ : అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని లద్నూర్, ధర్మారం, జాలపల్లి, బైరాన్ పల్లి, వల్లంపట్ల, బెక్కల్, నర్సాయపల్లి, సలకాపూర్, మర్మాముల, తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. లగ్నూర్ గ్రామంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో అర్చకులు కొడకండ్ల రాధాకృష్ణశర్మ, దూసకంటి రాజేష్ శర్మ, దూసకంటి నవీన్ శర్మ, వైదిక నిర్వహణలో సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని శాస్త్రపకంగా జరిపించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్వట్ల గ్రామంలో మహనీయులు డా.బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని పల్వట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పలు గ్రామాల్లో స్వాతంత్ర్య యోధుడు సంఘ సంస్కర్త రాజకీయ వేత్త ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం నాడు ఘనంగా నిర్వహించి బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. వీరారెడ్డి పంచాయతీ కార్యదర్శి ,శ్రీకాంత్, తాజా మాజీ సర్పంచ్ రాఘవేందర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లిలో జరిగిన శ్రీ అభయ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన ప్రముఖులు





కౌడిపల్లి మేజర్ న్యూస్: శ్రీ రామ నవమినీ పురస్కరించుకొని కౌడిపల్లిలో శ్రీ అభయ సీతారామ ఆలయంలో ఆదివారం నాడు నిర్వహించిన సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్పర్సన్ సుహాసిని రెడ్డి వేరు వేరుగా వచ్చి హాజరై స్వామి వారినీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి కృపా కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు తెలిపారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర

మునిపల్లి మేజర్ న్యూస్ః శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఆదివారం నాడు మండల పరిధిలోని చిన్నచెల్మెడ గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ కార్యనిర్వాహక అధ్యక్షుడు రుద్ర కృష్ణ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం చిన్నచెల్మెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ గడ్డమీది సంగన్న ఇటీవల మృతి చెందిన విషయం ఔ3= తెలిసిందే. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ్మా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు సంగన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బుర్కల పాండు, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్కల రాజు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్



నాయకులు రుద్ర క్రిష్ణ, వీరన్న, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## హాజరైన నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని రామాలయం ఆవరణలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో సాంప్రదాయ బద్ధంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు.. భక్తులకు సీతారాముల కళ్యాణ మహోత్సవం తిలకించడానికి ఆలయ ఆవ- ణలో ప్రత్యేకంగా భారీ ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేశారు.. ప్రత్యేకంగా వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన పూల పందిరిలో సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు... భక్తులందరికీ శ్రీ సరస్వతి శిశు మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

✦ కళ్యాణ వేదిక వద్ద కిటకిటలాడిన భక్తజనం ✦ ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,వంటేరు ప్రతాఫ్ రెడ్డి ✦ మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాలు





కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : భక్త కోటి వేయికళ్లతో ఎదురుచూసే శ్రీ సీతారాముల కల్యాణం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కనుల పండుగగా సీతారాముల కళ్యాణం వేద పండితులతో ఘనంగా నిర్వహించారు.గ్రామ పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.అంతకుముందు.వేప చెట్టు ఆంజనేయస్వామి దేవాలయం నుండి సీతారాములను ఎదుర్కొని జీలకర్ర బెల్లాన్ని సీతారాముల తలపై పెడతారు.కమనీయంగా సాగే కల్యాణ వేడుకకు ఈసంవత్సరం స్వామివారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందజేసిన తాజా మాజీ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ అందజేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భజన బృందం అన్ని





ఏర్పాట్లను చేశారు. దాతల సాయంతో అన్నదాన ప్రసాదాలుకార్యక్రమాలు నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి వంటేరు ప్రతాఫ్ రెడ్డి ,గ్రామస్తులు మహిళలు చుట్టుముట్టు గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.

## వెల్మకన్న గ్రామంలో నిర్వహించిన శ్రీ రాముని కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలోని వెల్మకన్న గ్రామంలో బాలవీర హనుమ దేవాలయంలో ఆదివారం నాడు నిర్వహించిన శ్రీ రాముని కల్యాణాన మహోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం దేశాయిపేట మెట్టు రాములు శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రాముడు దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అలాగే అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సారా రామా గౌడ్, నాగసానిపల్లి సర్పంచ్ ఎల్లమయ్య ఎంపీపీ రాజు నాయక్ , వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, నాయకులు రాజిరెడ్డి, పోల నవీన్ , సందీప్, రవి సాగర్ మహేష్ గౌడ్, శేఖర్ మండల పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కడవేరుగు లో బీజేపీ పార్టీ

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవెరుగు గ్రామంలో భారతీయ జనతా పార్టీ 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నాయకులు మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు భారతీయ జనతా పార్టీ దేశానికి రక్షగా ఉంటుందని నిస్వార్థంతోటి పనిచేస్తుందని దేశం అభివృద్ధి చెందాలంటే ఇంకా 100 సంవత్సరాలు దేశం లో అధికారంలో ఉండాలని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చల్లా బాల్ రెడ్డి మడికొండ శ్రీనివాసరావు, బయ్యారపు యాదగిరి గౌడ్. జాలిగామ రమేష్. కాసుల మల్లేశం,కిరణ్, సందీప్, కుమారస్వామి,నాగరాజు, రామరాజు మల్లేశం తదితరులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆరవ వార్డులో చలివేంద్రం ప్రారంభం

**- పుట్టి సందీప్ తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు**

**: టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు**



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని ఆరో వార్డులో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పుట్టి సందీప్ తన తల్లి పుట్టి బాలమని జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ సరాఫ్ యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రభాత రావు మాట్లాడుతూ సందీప్ ఏర్పాటుచేసిన చలివేంద్రం వేసవికాలం ముసే వరకు కొనసాగాలని అన్నారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ముందుకు వచ్చి పట్టణంలో ఆయా వార్డులలో చలివేదంద్రాలను ఏర్పాటు చేస్తే వేసవికాలం ప్రజల దాహార్తి తీరుతుంది అన్నారు. పార్టీ తరఫున ఎప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం పుట్టి సందీప్ మాట్లాడుతూ ప్రజలకు కొంతమేరకైన దాహార్తి తీర్చిన తృప్తి కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోతుల బొగుడ మోడల్ స్కూలులో, సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్పల్లి మండలంలోని పోతుల బొగుడ గ్రామ శివారులో గల మోడల్ స్కూల్లో ఆదివారం నాడు సిసి రోడ్డు పనులు ప్రారంభించినారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ,రూ:20 లక్షలు మంజూరైనందున ,విద్యార్థులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసినారు. పాఠశాల నుండి హాస్టల్ వరకు బురదమయంగా, రాళ్ళు రప్పలు ఉండుటచే, విద్యార్థులు నడవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. సీసీ రోడ్డు పనులు మంజూరు చేసినందుకు ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదములు తెలిపినారు .ఇట్టి కార్యక్రమం లో, ఆత్మ కమిటీ చైర్మన్ కచ్చూర్ రావు, ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ హబీబ్ , ఎక్స్ ఎంపీపీ, పత్రివిఠల్ ఈశ్వరయ్య ,మొదలగు వారు పాల్గొన్నారు.

# ఖేడ్ రామ మందిరానికి 50 లక్షల నిధులు : ఎమ్మెల్యే

## ● శ్రీ సీతారాముల స్వామి కి పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని అతిపురాతన సుప్రసిద్ధ దేవాలయం రామందిర్ లో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరై శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశరు శ్రీరామచంద్ర స్వామి వారిని ఆదర్శంగా తీసుకొని వారి





అడుగుజాడల్లో నడవాలని అన్నారు మరియు అతి పురాతనమైన రామాలయ నిర్మాణానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అలాగే కంగ్టీ శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయానికి మరియు కళ్యాణ మండపానికి మరియు బోరంచ గ్రామ సంగమేశ్వర ఆలయ నిర్మాణానికి మరియు అనంతసాగర్ గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ నిర్మాణనికి కూడా నిధులను మంజూరు చేయించి ఆలయాల నిర్మాణాలకు కృషి చేస్తున్నాం అని అన్నారు గతంలో ఏ నాయకుడు కూడా దేవాలయాల గురించి కానీ ఆలయ నిర్మాణల గురించి కానీ పట్టించుకోలేదు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కానీ నేను మాత్రం తెలంగాణ ప్రభుత్వం ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా



దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు తదనంతరం శ్రీ సీతరాముల స్వామి వారి ఆశీస్సులు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలపై చల్లని చూపు ఉండాలని ఎమ్మెల్యే దంపతులు స్వామి వారిని వేడుకున్నారు అలాగే శ్రీ కరణ్ గజేంద్రం మహారాజ్ ప్రవచనాన్ని విని వారి ఆశీస్సులు తీసుకున్నారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్, దారం శంకర్ సెట్ కౌన్సిలర్ వివేకానంద మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ఆకాష్ పాటిల్ హనుమాన్లు సెట్, పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల్ దమర్ గిద్ద గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై సీతారామచంద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ గ్రామం పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది దీనిలో భాగంగా చేర్యాల మండలం బిజెపి చేర్యాల రూరల్ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ అధ్యక్షతన జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఉన్న అట్టడుగు స్థాయి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందే విధంగా నరేంద్ర మోడీ గారు గత 11 సంవత్సరాలుగా అనేక పథకాలు దేశంలో ఉన్న అట్టడుగు స్థాయి ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడుగడుగున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అడ్డుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మేము ఇస్తున్నామని చెప్తున్నా సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వం నిధులతో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఈ సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంది దీనిని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి బూతులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది చేర్యాల రూరల్



మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాలలో భారతీయ జెండా ఆవిష్కరించి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకటేష్. 68 బూత్ అధ్యక్షులు గుంటి రాములు. 67 బూత్ అధ్యక్షులు పండుగ రాకేష్. శ్రీపతి కమలేష్ జంగని రాజు. డబ్బాటి హరి .మన్నే మహేష్ .శ్రీపతి సురేష్ .బాలయ్య. పండుగ మల్లయ్య. కమ్మరి బాలచారి .సలీం .పండుగ అశోక్. పోలోజు కిషోర్. దొడ్డి మహేష్ .దబ్బటి మహేష్ .పండుగ సాయి. పండుగ నాని. తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని మర్డి గ్రామంలో మరియు బీబీపెట్ గ్రామంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనీ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అన్న ప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడు బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సి డి సి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి జితూ రెడ్డి, వినోద్ పాటిల్, రాజు సెట్, నరేందర్, సంతోష్ రెడ్డి, కృష్ణ గ్రామల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ : జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం



కంది సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆమె స్వయంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వరకు తీసుకెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా ఘనవిజయం సాధించాలంటే ప్రతి కార్యకర్త త్యాగభావంతో కృషి చేయాలి” అని పేర్కొన్నారు. అలాగే, నిస్వార్థంగా పనిచేసే ఎందరో కార్యకర్తల కృషివల్లే భాజపా దేశవ్యాప్తంగా అధికారంలోకి వచ్చిందని, వారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్రావు రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, ద్వారక రవి, నరేన్ దేశ్పాండే, మీనా గౌడ్, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, బాల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సగర సంగం ఆధ్వర్యంలో అక్కన్నపేటలో బైక్ ర్యాలీ

రామాయంపేట మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని అక్కన్నపేట గ్రామంలో ఆదివారం నాడు సగర సంఘం %ట% సగర యు-ువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రామాయంపేట మండలంలోని అక్కన్నపేట రైల్వే గేట్ చౌరస్తా లో శ్రీరాముడి జెండాను ఆవిష్కరించుకొని , గ్రామం పురవీధుల్లో యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సగర యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ సాగర్ , మెదక్ జిల్లా యువజన విభాగం కార్యదర్శి చింటూ (శ్రీకాంత్) సాగర్, గ్రామ కమిటీ సభ్యులు కృష్ణ సాగర్,నవీన్ సాగర్, రమేష్ సాగర్,పనికర్ సాగర్, రామచంద్రం, నర్సింలు, యువజన సంఘం నాయకులు శ్రీను సాగర్, పవన్ సాగర్, రవి సాగర్,నాగరాజు ,మల్లేశం, రఘుపతి సాగర్, ప్రశాంత్ సాగర్,సురేష్ సాగర్, వేణు సాగర్, సాయి సాగర్, రంజిత్ సాగర్, నిఖిల్ సాగర్,రాజు సాగర్,



క్రాంతి సాగర్,రాజేష్ సాగర్, దినేష్ సాగర్, భారత్ సాగర్,మరియు సగర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



దుబ్బాక/ అక్బర్ పేట-భుంపల్లి సూర్యమేజర్ న్యూస్: మండల పరిధిలోని పోతరెడ్డి పేట గ్రామ రామాలయ కమిటీ చైర్మన్ ఏలూరి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినా శ్రీ రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆలయ కమిటీ డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బండలగూడలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం



రామచంద్రపురం మేజర్ న్యూస్ : శ్రీరామనవమి పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండల గూడ శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : బీజేపీ ఆవిర్బవా దినోత్సవం సందర్బంగా నిజాంపేట్ మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ అనతి కాలంలో బీజేపీ ప్రపంచంలో నే అతిపెద్ద పార్టీ గా అవతరించిందని రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిచి తెలంగాణ లో అధికారం కోసం కృషి చేస్తామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ లో ప్రతి కార్యకర్త వాజీపేయి, దీన్ దయాల్ శర్మ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ గార్ల ఆశయాలను నెరవేర్చాలని, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో మండల జనరల్ సెక్రటరీ నరేష్ మహంకాళి, కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ రమేష్, మండల ఉ పాధ్యక్షులు సిద్దారం రెడ్డి బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మహేష్, మధు, కుమార్, బాజా అంజయ్య, మ్యాకల రమేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా సీతారాముల కళ్యాణం మహోత్సవ పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు

రామచంద్రపురం మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో రామచంద్రాపురం పట్టణం నందు పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మెదక్ నిజాంబాద్. కరీంనగర్ ఆదిలాబాద్ పట్ట బద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజిరెడ్డి మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహిం





చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ నడం జరిగింది. అనంతరం అన్న సమారాధన నిర్వహించడం జరిగింది ఈ కార్య క్రమంలో సత్యనారాయణ రెడ్డి దంపతులు, దేవేందర్ రెడ్డి దంపతులు, మైపాల్ రెడ్డి దంపతులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గడీల గీత, ఆశి రెడ్డిల ఆధ్వర్యంలో

## శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం నాడు మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ గడీల గీత ఆశిరెడ్డి, దూది సంగమేశ్వర్ నాగరాణి చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణం వారి స్వగృహంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశి రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగిందని, సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో లోకమంత సస్య శ్యామలగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు అందరు శ్రీ సీతారాములను దర్శించుకోవడం జరిగింది. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**- భక్తులతో కిక్కిరిసిన రామ, హనుమాన్ దేవాలయాలు**

**- పాండిచ్చేరు కట్ట వద్ద అన్నదానంలో పాల్గొన్న సుమారు 5 వేలకు పైగా భక్తులు**

రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట పట్టణంతోపాటు మండలంలో అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమిని ఆదివారం భక్తులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలను ఊరేగింపుగా నిర్వహించి రామాలయం, హనుమాన్ దేవాలయాలు వద్దకు చేరుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. రామయంపేట పట్టణంలోని పాండిచ్చేరి కట్ట వద్ద గల కోదండ రామాలయంలో ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు హాజరై పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి సుమారు 5 వేలకు పైగా భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టింది. రామాయంపేట మండలం



దామరచెరువు హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణాన్ని పాకాల కవితబిఅమరేంద్రరావు దంపతులు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అన్నదానం కార్యక్రమం చేపట్టి భక్తిశ్రద్ధలతో సీతారాములు విగ్రహాల ఊరేగింపు వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రగతి ధర్మారం గ్రామంలోని రామాలయం లో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పంతులు రాఘవచారి, సత్యనారాయణ, శ్రీనివాసులతో పాటు అధ్యక్షుడు నవాత్ ప్రభాకర్, కార్యదర్శి మదు నాల స్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు రవీందర్, నక్క సిద్ధిరాములు, నవాత్ సురేష్ నవత్ నవీన్, నవత్ మహేష్, నవత్ కిరణ్, శ్రీనివాస్, వాసు, బసవరాజు, సాంగ్ అని సుధాకర్, చిట్టి మట్టి మల్లి నరేందర్ రెడ్డి, పండు, సిద్ధిరాం రెడ్డి, పాకాల శ్రీధర్ రావు, శేఖర్ రావు, అమరేందర్ రావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం తో పాటు అన్ని గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు హిందూ మత విశ్వాసాల ప్రకారం దశరథుడు, కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించాడు. త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున, వసంత ఋతువు కాలంలో, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు పుట్టాడు. అందుకే ఈ పవిత్రమైన రోజున ప్రతి సంవత్సరం మన దేశంలో శ్రీరామ నవమి వేడుకలను జరుపుకుంటారు. ఈరోజు హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. సీతారాములను ఆదర్శంగా తీసుకుంటారు ఈ లోకోత్తర కళ్యాణం జరిగినప్పుడే లోక కళ్యాణ యజ్ఞానికి హేతువుగా నిలబడిందని శాస్త్రాలలో వివరించబడింది. శ్రీరామ చంద్రుడు, జానకి దేవి ఇద్దరూ సాధారణ వ్యక్తులు కాదు. వీరిద్దరూ యజ్ఞ ఫలితం ఆధారంగా ఆవిర్భవించారు. దశరాథ మహారాజు తన వంశం తరించడానికి పుత్ర సంతానం కోసం చేసిన యాగం ఫలితంగా శ్రీరాముడు జన్మిస్తాడు. అదే సమయంలో యజ్ఞం నిర్వహించేందుకు యాగ శాల కోసం భూమిని తవ్వుతున్న జనకుడికి నాగేటి చాలు ద్వారా లభించిన యజ్ఞప్రసాదమే సీతమ్మ తల్లి.ఆదివారం సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు కొల్చారం శివాల యం నుండి పల్లకి తీసుకొని శ్రీరామ భక్త బృందం భజన పాటలతో గ్రామ పురోహితుని శ్రీ కోలాచల శ్రీనివాస్ శర్మ ఇంటికి వెల్లి అక్కడ నుంచి శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను పల్లకిలో కూర్చోబెట్టి డీజే చప్పుడుతో భక్తి భజన కీర్తనలతో శ్రీరామ భక్త బృందం మట్టం లోని శివాలయానికి తీసుకువచ్చి సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ఏర్పాటు చేసిన ముత్యాల పందిరిలో సీతారాముల కళ్యాణం కన్నుల పండగ జరిపారు ఈ కార్యక్రమంలో ముత్యం అనిల్ కుమార్ దంపతులు పలాట శివకుమార్ గౌడ్ దంపతులు గంగసాని



రాజిరెడ్డి దంపతులు వినీల దంపతులు కళ్యాణంలో కూర్చున్నారు కళ్యాణం అనంతరం సీతారాముల వారికి ఓడిబియ్యం పోసి తీర్థప్రసాదాలు అన్న వితరణ స్వీకరించారు ఈ కల్యాణ మహోత్సవానికి కొల్చారం గ్రామస్తులు భారీ సంఖ్యలో వచ్చి సీతారాముల కల్యాణాన్ని చూసి తరిచిపోయారు ఈ కళ్యాణ మహోత్సవంలో జూలకంటి సంగమేశ్వర్ వడ్ల ప్రభాకర్ రాజిరెడ్డి చిన్న రాములు కొల్చారం తాజా మాజీ సర్పంచ్ రాజా గౌడ్ చెన్నయ్య ముత్యం రఘు వనమాల శ్రీధర్ అనిల్ ముత్యం ప్రవీణ్ కుమార్ శ్రీను వడ్ల శివకుమార్ చింతల శేఖర్ చౌరీ గారి సుధాకర్ ప్రవీణ్ తమ్మలి సంతోష్ డాక్టర్ బాలరాజు పట్లూరి నర్సింహులు అశోక్ గౌడ్ శివ గౌడ్ దుర్గా ప్రసాద్ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ ఆశన్న గారి శ్రీశైలం శ్రీధర్ గౌడ్ ఆరుగొండ అశోక్ వీరేశం బిట్ల అశోక్ నర్సింలు పెద్దపురం అశోక్ గ్యాస్ కృష్ణ పాండ్ర వెంకటేశం మరియు శ్రీరాముని భక్త బంధం సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు.

# శ్రీ సీతారాములను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు జయశ్రీ రెడ్డి భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై సీతారామచంద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఖేడ్ మాజీ ఎమ్మెల్యే దంపతులు జయశ్రీ రెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారుద. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైరన్ నజీబ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు మాధవరావు పటేల్, దత్తు కురుమ, సంతోష్ కురుమ, రాములు, అంజి, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద శంకరంపేట లోని బిజెపి కార్యాలయంలో ఆదివారం మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.. భారతీ-య జనతా పార్టీతోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్ అన్నారు... దేశం మొత్తం లో యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ.. రాజమళ్ళ సాయిలు.. రాజు భూషణం.. సురేష్.. కృష్ణ. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆయా గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీరామదళ్ యూత్, గ్రామ-స్తుల సహకారంతో సీతారాముల విగ్ర ఉత్సవాలను భక్త భజన సంకీర్తనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామ్ దళ్ యూత్ గ్రామస్తుల సహాయ సహకారాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటామని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ మహిళలుగ్రామస్తులు పెద్ద సంఖ్యలో సీతారాముల కళ్యాణం తిలకించారని ఆ స్వామి వారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని స్వామివారిని వేడుకున్నామన్నారు. అనంతరం కమిటీ



సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమంతో పాటు పానకాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ దళ్ యూత్ సభ్యులు, భజన కళ మండలి సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ దినోత్సవం సంబరాలు



కొల్చారం మేజ న్యూస్: ఆదివారం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా భారతీ-య జనతా పార్టీ యొక్క పతాకం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిన్నఘనపూర్ బూత్ అధ్యక్షులు మంద మహేష్, నాయి కోటి గోవర్ధన్ ఆహ్వానం మేరకు మండల పార్టీ అధ్యక్షులు హరీష్ చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ జెండావిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవికాంత్ మండల సీనియర్ నాయకులు బాబా గౌడ్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మండల బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్ , జిల్లా నాయకులు అంజా గౌడ్ బూత్ ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ , తలారి లక్ష్మణ్ , బూత్ వైస్ ప్రెసిడెంట్ పెంటయ్య , బూత్ వైస్ ప్రెసిడెంట్ దిబ్బనూరు మల్లేష్ , కిషన్ బీజేవైఎం నాయకులు రంజిత్ , సాయి కుమార్ గారు,దేవ్ బీరప్ప ఎస్సీ మోర్చా నాయకులు సత్తయ్య గారు మరియు కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల్ (బిబిపేట్) గ్రామ పరిధిలోని జమ్లా తండకు చెందిన వీరమని పోచపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మెకానిక్ షాపును ఆదివారం ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పిటిసి దేవదాస్, కృష్ణమూర్తి నాయకులు గోవింద్, వకీల్ అఖిల్, భీమ్లా నాయక్, పండరి నాయక్, పండరీ పటేల్, దత్తు కురుమ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల్ సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన నవీన ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 10,000 రూపాయల చెక్కు లబ్ధిదారులకు ఆదివారం అందజేసిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చారి పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ అధ్యక్షులు పండరి, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, ఇస్మాయిల్, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు కలెక్టర్





- ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ, ఉత్తమ విద్యాబోధన
- జిల్లాలో 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యం
- టేక్మాల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్
- ఆసుపత్రి, కేజీబీవీ, సబ్ స్టేషన్ పరిశీలించిన కలెక్టర్
- అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్

: మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటూ, సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ , జిల్లాలో నిరంతర విద్యుత్ అందించడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు . సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ మందులు నిల్వ చేయి స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించి ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్య అందించాలని వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని, సమయపాలనతో విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ ఆదేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నలతో , జవాబులతో సామర్థ్యాలను పరీక్షించారు. సానుకూల సమాధానం విద్యార్థుల నుండి రాబట్టి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన మెనూ అందించి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. స్టోర్ రూమ్ను పరిశీలిస్తూ కూరగాయలు పప్పు దినుసులు నాణ్యతతో కూడినవి ఉండాలని, భోజనం తయారు చేసిన వెంటనే రుచి సూచి ప్రాధాన్యతనిస్తూ తయారు చేసిన మెనూ తప్పనిసరిగా టేస్ట్ చూడాలని తదుపరి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించాలని చెప్పారు జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉంటున్నాయని కలెక్టర్ వివరించారు. తదుపరి మండల కేంద్రంలో 33/11 కె.వి విద్యుత్ సబ్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా మండల కేంద్రంలో ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది 24 గంటలు విద్యుత్ అందించడానికి మీ శాఖ ద్వారా తీసుకున్న చర్యలు, ఓవర్ లోడింగ్ ,సంబంధించిన విషయాలను విద్యుత్ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కోతలు లేని విద్యుత్ అందించడం లక్ష్యంగా అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్ లింగాయత్ సమాజ అధ్యక్షుడు రాజశేఖర్ షెట్కార్ కు అభినందనలు



జహీరాబాద్ మెజర్ న్యూస్....జహీరాబాద్ లింగాయత్ సమాజ అధ్యక్షులు రాజశేఖర్ షెట్టికార్ కర్ణాటక రాష్ట్రంలోని మార్కుందా గ్రామంలో భారత్ పెట్రోలియం బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆయనకు సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షుడు శెట్టి జయప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ యవపురం శివప్రసాద్, తహసిల్దార్ చక్రవర్తి, ఏఆర్ సిద్ధప్ప, పట్లోళ్ల శివరాజ్ పటేల్ తదితరులు అభినందనలు తెలిపారు. రాజశేఖర్ షెట్కార్ నూతన వ్యాపారోత్సాహానికి శుభాకాంక్షలు తెలిపిన వారు, సమాజ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## సీతారాముల కళ్యాణం ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం డివిజన్లో ఉన్న మందుముల శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ సీతరాముల కళ్యాణమహెూస్తావ కార్యక్రమంలో భాగంగా కళ్యాణమహెూస్తావంలో పాల్గొని కళ్యాణం నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,గ్రామస్తులు,నాయకులు,గ్రామ పెద్దలు,అన్ని కులస్తుల నాయకులు,సభ్యులు పాల్గొనడం జరిగింది.

## రాయికోడ్ చౌరస్తా చీమ్నపూర్ లో సావిత్రబాయి పూలే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్





రాయికోడ్ సూర్య మేజర్ న్యూస్: రాయికోడ్ మండలంలోని చిమ్నపూర్ రాయికోడ్ చౌరస్తా రోడ్ శివారులో సావిత్రబాయి పూలె క్రికెట్ టోర్నమెంట్ కు స్థలాని పరిశీలించి జేసీబీ ట్రాక్టర్లతో క్రీడ ప్రహంగణం అట వాళ్లకు ఏ ఒక్క చిన్న సమస్య రాకుంట స్థలానికి శుభ్రం చేపించి తేదీ ఖరారు చేసిన రాయికోడ్ మండలం ముదిరాజ్ సంగం అధ్యక్షులు రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో దాతల సహకారం తో తేదీలను ఖరారు చేసిన రాజు ముదిరాజ్ 13 వ తేదీ రోజు డ్రా తీయడం జరుగును తేదీ 14 న ఉదయం 9.30నిమిషాలకు ఆట ప్రారంభం జరుగును ఈయొక్క అట లో పాల్గొనే జట్లు కు టోర్నమెంట్ నిర్ణహించిన సభ్యత్వం రుసుము 5100 రూపాయలు చెల్లించి వారి టీమ్ ను నమోదు చేసుకోగలరు ఈయొక్క అట కు వచ్చిన ప్రేక్షకులకు మరియు క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగును జిల్లా లోని అన్ని మండలాల మరియు గ్రామాల జట్లకు అవకాశం కల్పించారు విన్నరు జట్టుకు మొదటి బహుమతి 100000 ఒక లక్ష రూపాయలు రన్నరు జట్టుకు రెండవ బహుమతి 50000 యాభై వేయిల రూపాయలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మంచి ప్రోత్సహకం ఇవ్వబడును కావున నేటి నుండి తేదీ ఏప్రిల్ 7 వ తేదీ నుండి ఎంట్రీ పీజ్ ను కట్టి రషీద్ తీసుకోని మీకు కేటాయించిన తేదీలలో మీరు ఆటలో పాల్గొనగలరు ఎంపెయిర్ యొక్క నిర్ణయం తుది నిర్ణయం కావున అన్ని మండలాల క్రికెట్ అభిమానులు క్రీడాకారులు ఆహ్లాదకరమైన క్రీడమైదానంలో పాల్గొని మీయొక్క ఆటలో ప్రతిభ కనబరిచి విజయవంతం చేయగలరని రాజు ముదిరాజ్ తెలపడం జరిగింది ఈయొక్క టోర్నమెంట్ మ్యాచ్ లకు సంబంధించిన సమాచారం కోసం జహీర్పటేల్ పోన్ 9640090578రాజు ముదిరాజ్ 9010065512 హైమద్ 9949027363 డేవిడ్ 9440629383, సంప్రదించగలరు ఈయొక్క క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన దాతలకు తగిన ప్రాధాన్యం ఇవ్వబడును.

## అంగరంగ వైభవంగా మెదక్ కోదండ రామాలయం సీతారాముల కళ్యాణ మహెూత్సవం చూసి తరించిన భక్తజనం..



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: శ్రీరామనవమి సందర్భంగా మెదక్ కోదండ రామాలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు నియోజక వర్గ ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే కోదండ రామాలయంలో రాములోరి కల్యాణ వేడుక ఆదివారం మెదక్లో లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. . దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారని చెప్పారు. కోదండ రాముని ఆశీస్సులతో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కోదండ రాముని కోరుకున్నట్లు కలెక్టర్ వివరించారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు - ప్రతి భక్తునికి ముత్యాల తలంబ్రాలు

సంగారెడ్డి మెజర్ న్యూస్...శ్రీరామ నవమి సందర్భంగా సంగారెడ్డిలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సీతారాముల దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఆలయం నుంచి పాత బస్టాండ్ వరకు



భక్తులు క్యూలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు. ఆభరణాలను



ఊరేగింపుగా తీసుకువచ్చిన జగ్గారెడ్డి సంగారెడ్డిలోని శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జగ్గారెడ్డి నివాసం నుంచి దంపతులు సీతారామ చంద్రుల స్వామివారి బంగారు ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయంలో జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగా యి. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆనవాయితీగా నిర్వహించడం గత 40 సంవత్సరాల నుండి కార్యక్రమము నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా శ్రీ మదానంద స్వామి మహేశ్వర సిద్ధాంతి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ ముత్యాల తలంబ్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్, కూన సంతు, మహేష్, కిరణ్ గౌడ్ రామ్ మందిర్ భక్త జన బృందం సభ్యులు పోలీసులు వారంటర్స్ ఆలయ సిబ్బంది తదితరులు.